# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, నవంబర్ 21, 2023 పేజీలు :




# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మకండి

**-ఇందిరమ్మ రాజ్యం మాకొద్దు**
**-ఉచితంగా 80 లక్షల మందికి కంటి పరీక్షలు**
**-ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారు**
**-కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన చరిత్ర ఉంది**
**-రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు**

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 20, మనం న్యూస్ :** ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వారు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు పొందడానికి చూస్తున్నారని ఇందిరమ్మ రాజ్యంలో అన్ని ఆరోజు కష్టాలే ఉండేదని తినడానికి తిండి నీరు లేక వ్యవసాయానికి అనేక ఇబ్బందులు పడే వాళ్ళమని అందుకనే ఆనాడు ఎన్టీ రామారావు పార్టీ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోషాడని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రజా ఆశీర్వాద సభ స్టేషన్ఘన్పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రశేఖర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది పోటీ పడుతున్నారు గ్రామాలలో తిరుగుతున్నారు పార్టీల పేరుతో వస్తున్నారు కానీ పార్టీల చరిత్ర పార్టీలో ఉన్న నాయకుల చరిత్ర తప్పకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో అనేక మంది పాల్గొన్నారు పేదల పక్షం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆ రాష్ట్రాలలో ఏం చేస్తున్నాయి అంటూ విమర్శించారు 50 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఏం చేసిందని అందుకోసమే ఆరోజు తెలుగుదేశం పార్టీ పుట్టినదని కాంగ్రెస్ పార్టీని ఓడించినదని వారు గుర్తు చేశారు మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అనడంలో శుద్ధ అబద్ధమని ఇందిరమ్మ రాజ్యంలో అన్ని కష్టాలే ఉండేదని గ్రామాల అభివృద్ధి కాలేదని గ్రామాలలో మంచినీటి సాగునీటి విద్యుత్తు రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయంటూ ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేకమందికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పెన్షన్ విధానాన్ని తొలగించి 1000 రూపాయలు పెంచని ఇచ్చామని రానున్న రోజులలో 5000 పెన్షన్ ఇస్తామన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది ప్రజలు ఉండగా అందులో 80 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింప అంటూ తెలిపారు 1,10,000 ఎకరాలకు సాగునీరు అందించామని వేలేరు ధర్మసాగర్ వాగుల నుండి చెక్ డ్యాములు ద్వారా దేవాదుల ద్వారా నీరును వస్తే బాగుంటుందని పల్లె రాజేశ్వర్ రెడ్డి అడగగానే ఆ ప్రాంతాలకు నీరు అందించమంటూ తెలిపారు ఇక కర్ణాటక ఉపముఖ్యమంత్రి కరెంటును మహా రాష్ట్రంలో ఐదు గంటలు ఇస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇక్కడ 24 గంటలు ఇస్తున్నామని అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఐదు గంటలు ఇస్తుందా అంటూ ఎదగా చేశారు ఇక భట్టి విక్రమార్క మరియు రాహుల్ గాంధీలు ధరణి ఎత్తివేస్తామని అనడంలో ఎంత ద్రోహం ఉందో రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఆటో రిక్షా కార్మికులకు మరియు ఆర్టీసీ కార్మికులకు తప్పకుండా మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వారిని ఆదుకుంటామని ఆర్టీసీ కార్మికులకు గవర్నర్ అలసత్వం చేయడం వల్ల వారి కొన్ని కోరికలు తీర్చలేకపోయాం అంటూ తెలిపారు ఇక్కడ -మిగతా 2లో

### ముదిరాజుల్లో ఇల్లు లేని
# పేదవారికి ఇల్లు కట్టిస్తాం

**-కూలి పని చేసే మహిళలకు 3000 ఇస్తాం**
**-ముదిరాజుల చదువుకున్న యువకులకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తాం**





**పాలకుర్తి/తొర్రూర్, నవంబర్ 20, మనం న్యూస్ :** తొర్రూరు మండల కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్స్ లో నియోజకవర్గం ముదిరాజ్ ఆశీర్వాద మహాసభ సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ ముదిరాజ్ మహాసభకు తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శాఖ మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, శాసనమండలి వైస్ చైర్మన్ బండా. ప్రకాష్ ముదిరాజ్ పాల్గొని ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఒక్క మన తెలంగాణలోనే 50 లక్షలు పైగా చెరువులు ఉన్నాయని, మిషన్ కాకతీయ ద్వారా మన చెరువులను తవ్వించి నీళ్లు నింపి చేపలు పెంచుకునేలాగా ముదిరాజ్ బిడ్డలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వెహికల్స్ కూడా పంపిణీ చేసిన ఘనత మన కేసీఆర్ ది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముదిరాజ్ పిల్లలను వారి చదువు తగ్గట్టుగా ట్రైనింగ్ ఇచ్చి మంచి మంచి ఉద్యోగాలు ఇప్పిస్తాన న్నారు. ప్రతి లో ముదిరాజ్ బిడ్డలందరికీ ఇల్లు లేని పేదలకు కొత్తగా కట్టుకుని అప్పు చేసిన వారికి ఇల్లు బిల్లులు ఇప్పిస్తా నని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మీరందరూ -మిగతా 2లో

### విభజన హామీలను అమలు చేయడంలో
# బీజేపీ బిఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలం

**-ఎన్నికల సమయంలోనే ఈ రెండు పార్టీలకు ప్రజలు గుర్తుకు వస్తారు.**
**-మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన సాగిస్తున్న వెనక్కి పంపాలి.**
**-కాంగ్రెస్ పార్టీని ఆదరించండి..**
**-కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి నాయిని**





**హనుమకొండ, నవంబర్ 20, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్రలో భాగంగా హన్మకొండ 53 వ డివిజన్ లో రంగ్ బార్ నుండి ప్రారంభమై లష్కర్ సింగారం, ఆదర్శ కాలనీ, గోపాల్పూర్ ఎక్స్ రోడ్, సమ్మయ్యనగర్, సరస్వతి నగర్, మాధవనగర్, -మిగతా 2లో

# కమిషనర్ పాపం పండింది

**- ఏసీబీ ట్రాప్ అడ్డంగా దొరికిన కమీషనర్ రజిత**
**- 40 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మునిసిపల్ కమీషనర్**







**జనగామ, నవంబర్ 20, మనం ప్రతినిధి :** అడుగు తీసి అడుగేస్తే లంచం పేదలు నిర్మించుకుంటున్న గృహ నిర్మాణాల కోసం లంచం ఎటు చూసినా లంచం లంచం జనగామ మునిసిపల్ చరిత్రలోనే మునుపెన్నడు జరగని విదంగా అవినీతికి పాల్పడిన జనగామ మునిసిపల్ కమీషనర్ పాపం పండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు -మిగతా 2లో



**జనగామ, మనం న్యూస్:** ఈరోజు జనగామ నియోజకవర్గం 1వ వార్డు నుండి 6 వ వార్డు వరకు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించ భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ ప్రతి వార్డు లో మంచి స్పందన వస్తోంది అని అన్నారు రైతు గుర్తు ఓటు వేసి మద్దతు ఇస్తామని అన్నారు మార్పు ప్రతి ఓటరు కోరారు కార్యక్రమంలో హరిప్రసాద్ జొడో సంపత్ రాంనర్సయ సంజీవ్ జ్యోతి నర్సమ్మ రాజేశ్వరి అనసూయ తదితరులు పాల్గొన్నారు

# కమిషనర్ పాపం పండింది

**మొదటి పేజీ తరువాయి....**అడ్డంగా దొరికిపోయింది. నిర్మాణానికి సంబందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని అనే మాదిరిగా ఉంది. మునిసిపల్ పరిదిలోది కాబట్టిమునిపల్ కమీషనర్ కనుసన్నుల్లోనే జరగాలి కాని అది మించి జరిగితే అంతే సంగతులు మునిసిపల్ అధికారులు వీరంగం చేస్తారు. ఘటనకు సంబందించి ఏసీబీ అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం, బండ్లగూడ గ్రామానికి చెందిన చిట్టిపల్లి రాజు 2023 సంవత్సరంలో జనగామ జిల్లా కేంద్రంలో కమ ర్షియల్ నిర్మాణం చేపట్టేందుకు అన్ని పరిమీషన్లు తీసుకుని నిర్మాణం చేస్తున్న క్రమంలో మునిసపల్ చట్టం ప్రకారం మునిసిపల్ కు సంబందించి పది శాతం మార్ట్‌గేజ్ చేయాల్సి ఉంటుంది అదే విదంగా రాజు మునిపల్ చట్టం ప్రకారం 10 శాతం మునిసిపల్ కు మార్ట్‌గేజ్ చేసి నిర్మాణం పూర్తి చేసుకున్నాడు. నిర్మాణం పూర్తి అయ్యాక రిటర్న్ మార్ట్‌గేజ్ కోసం మునిపల్ కమీషనర్ ను ఆశ్రయించగా అవినీతికి పాల్పడి డబ్బులు డిమాండ్ చేసింది. దీంతో సరే అనే ఎంతో కొంత పట్టుకు వెలితే సరిపోదని 50 వేల రూపాయలు డిమాండ్ చేయగా 50 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో భాదితుడు రాజు వద్ద డబ్బులు ఇబ్బందిగా ఉండంతో ఎలాగైనా రిటర్న్ మార్గేజ్ కాదేమోనని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో సోమవారం రాజు మునిపల్ కమీషనర్ రజిత ను కలువగా 2 గంటలపాటు సమయం పడుతుందని చెప్పి కాంట్రాక్టర్లతో మాట్లాడుకుంటూ సమయం వృధా చేస్తుందని మరోసారి మేడం వద్దకు వెల్లగా సీరయస్ గా చేస్తానుగా కూర్చో అంటూ దమాయించడంతో ఏమీ చేయలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఏసీబీ అధికారులు జనగామ మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని రాజును కలిశారు. దీంతో రాజు వద్ద ఉన్న డబ్బులను లంచంగా ఇచ్చేందుకు రజిత వద్దకు వెల్లగా డ్రవైర్ నవీన్ కు ఇవ్వండని తెలపడంతో బాదితుడు రాజు డ్రైవర్ నవీన్ కు 40 వేలను ముట్టజెప్పారు. మునిపల్ కమీషనర్ రజిత కారులో ఉంచారు. దీంతో రాజు వద్ద తీసుకున్న డబ్బులు ఎక్కడ ఉన్నాయని అడగగా తెలవది అంటూ సమాదానం దాటవేసే ప్రయత్నం చేశారు. ఏసీబీ అధికారులు డబ్బులు తీయాలని డ్రైవర్ ను దబాయించడంతో కారులో దాచుకున్న డబ్బులు తీసి అధికారులకు ఇచ్చాడు. దీంతో రజిత లంచానికి పాల్పడిందని నిర్ధారణ చేసుకొని కేసు నమోదు చేశారు. మున్సిపల్ కమిషనర్ రజిత ను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకొని పూర్తి విచారణ చేపడుతున్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

**రాయపర్తి, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈ రోజు ఇంటి ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓట్ వేసి భారీ మెజారిటీ తో గెలిపియాలని ప్రచారం



నిర్వహించిన..?రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు బతుకమ్మ, బోనాలు, కోలాటాలు, మరియు డప్పు చప్పులతో స్వాగతం పలికారు...

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మకండి

**మొదటి పేజీ తరువాయి....** నియోజకవర్గంలో డాక్టర్ తాటికొండ రాజయ్యకు టికెట్ ఇవ్వకుండా కడియం శ్రీహరికి ఇచ్చామని అయితే రాజయ్యను తక్కువ చూపు చూడమని తప్పకుండా ఆయనను ఉన్నత స్థానంలో తీసుకువెళ్తామని అన్నారు ఇక మీ కడియం శ్రీహరి చరిత్ర ఉందని ఈ నియోజకవర్గమంటే ఆయనకు ఇష్టమని ప్రజలు ఎంతో ఆయనను ఆదరిస్తారని ఆయన కోరిన మున్సిపాలిటీ వంద పడకల ఆసుపత్రి మరియు ఇతర పనులను తప్పకుండా చేసి పెడతామని రానున్న ఎన్నికలలో కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. స్టేషన్గన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా ప్రజల వెంట ఉన్నానని అనేక అభివృద్ధి పనులు చేశానని ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆశీస్సులతో నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నన్ను పంపించాడని ఇక ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే తప్పకుండా ఎమ్మెల్యేగా గెలిచి మనం బహుమతిగా ఈ సీటును అంది ఇవ్వాలని వారు కోరారు.

సార్ మాది దళిత నియోజకవర్గం దళితుల సంఖ్య ఎక్కువగా ఉన్నది మీరు ఇచ్చినటువంటి అభివృద్ధి పనులను తూచా తప్పకుండా ఇక్కడ చేస్తున్నాము కాకపోతే 100 పడకల ఆసుపత్రి మాకు మూడు గ్రామాలను కలిపి మున్సిపాలిటీని అంది ఇవ్వాలని ఇక్కడ అనేక మంది ప్రజలు మీ రాక కోసం ఎదురు చూశారని మేము కోరిన కోరికలను తప్పకుండా తీరుస్తారని కోరుతున్నట్లు వారి తెలిపారు అదే విధంగా ఈ ప్రాంతానికి అనేకమంది వచ్చి వెళ్లారు తప్ప అభివృద్ధి చేయలేదని కడియం శ్రీహరి అన్నారు

మోడల్ ఇంజనీరింగ్ కళాశాలను ఇవ్వాలని అదేవిధంగా ఉపాధి కోసం లెదర్ పార్కులో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నారని వారికి తప్పకుండా నిధులు కేటాయించి దానిని మనం మళ్లీ ప్రారంభించాలని కోరారు ఎన్ని జన్మలెత్తినా ఈ నియోజకవర్గ ప్రజలను మర్చిపోనని ఇక్కడ ఈ ప్రాంత ప్రజలకు నాకు రాజకీయ జన్మనిచ్చారని అందుకోసమే 30 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని నాకు తోచినంత అభివృద్ధి చేశానని ప్రస్తుతం రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నిధులతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని వారన్నారు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ సభలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఎంపీ దయాకర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి బాలమల్లు జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం భువనగిరి రవీందర్ నాయకులు ఎడవెల్లి కృష్ణారెడ్డి సిహెచ్ నరేందర్ రెడ్డి బెలిదే వెంకన్న .బ్రహ్మారెడ్డి చేపూరి వినోదు ఎస్ఎస్కె కృష్ణ మాదాస్ వెంకటేష్ రాపోలు మధుసూదన్ రెడ్డి సారంగపాణి సర్పంచి సురేష్ కుమార్ ఆకుల కుమార్ ఎంపీటీసీ లత శంకర్. జడ్పిటిసి బేబీ శ్రీనివాస్ ఎంపీపీ రేఖ గట్టయ్య. కవితా రెడ్డి మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు సుదర్శన్ .కనకయ్య అయోధ్య లతోపాటు ఏడు మండలాల మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసిలు ఎంపీపీలు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులతో పాటు ఏడు మండలాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున సభకు పాల్గొన్నారు.

# ముదిరాజుల్లో ఇల్లు లేని...

**మొదటి పేజీ తరువాయి....** బీఆర్ఎస్ కు ఓటు వేసి నన్ను గెలిపించాలని తెలిపారు కూలి పని చేసే మహిళలకు 3000 కూడా వచ్చేలా ఏర్పాటు చేస్తునని, చనిపోయిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల బీమా ఇప్పిస్తానని తెలిపారు ఎమ్మెల్సీ,శాసనసభ మండలి వైస్ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్‌లి మాట్లాడుతూ మన ముదిరాజ్ బిడ్డల ఆశీర్వాదంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని,కాబట్టి ఇప్పుడు నేను మీకు ఒక మాట ఇస్తున్న నేను ఈ అధికారంలో ఉన్నప్పుడు వచ్చే డబ్బులన్నీ మన ముదిరాజ్ బిడ్డల సంక్షేమానికే వాడుతాననిఅన్నారు. తెలంగాణ రాకముందు మన బ్రతుకులు ఎట్లుండేవో తెలంగాణ వచ్చిన తర్వాత ఇప్పుడు ఎలా అభివృద్ధి దూసుకొతున్నాము ఒకసారి ఆలోచించలని, ముదిరాజుల భవనాలు ఎక్కడా లేవని బాధపడొద్దు ఇప్పటికే ముదిరాజుల భవనాలకి 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాను ఇంకా మా దృష్టికి వస్తే ఖచ్చితంగా మా సొంత డబ్బులు వెచ్చించైనా మనం భవనాలు కట్టుకుందాంని అన్నారు. మన అందరము కారు గుర్తుకు ఓటు వేసి దయాకర్ రావు ను ఈసారి భారీ



మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టరు మాచర్ల బిక్షపతి, సొప్పరి సోమయ్య, చిక్కుడు రాములు, మాచర్ల ఎల్లయ్య, నియోజకవర్గ నాయకులు మండల నాయకులు ముదిరాజులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### విభజన హామీలను అమలు చేయడంలో

# బీజేపీ బిఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలం

**మొదటి పేజీ తరువాయి...** విజయనగర్ కాలని, మాహాత్మ నగర్, టిబి హాస్పిటల్ వెనక వైపు, సహకార్ నగర్ మీదుగా సాగి వాయుపుత్ర కాలని వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ బిఆర్ఎస్ పాలనలో దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల పెట్రోల్, గ్యాస్, డీజిల్ రెట్ల పెంపుతో మధ్యతరగతి కుటుంబాల బతుకు భారమయింది, పేదరికం, నిరుద్యోగ రేటు తీవ్ర స్థాయిలో చేరాయి, మెకిన్ ఇండియా, హర్ ఘర్ జల్, ఆత్మనిర్భర్, భారత్ లాంటి మోడీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి.విభజన చట్టం ప్రకారం తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలను అమలు చేయడంలో బిజేపి ప్రభుత్వం విఫలం చెందింది, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామంటూ బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. మోడీ పాలనలో దేశంలో తీవ్ర స్థాయిలో చేరిన నిరుద్యోగ రేటు, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది. మిగూలు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు, మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగితున్నారు. తోమ్మిదేంట్ల పాలనలో ముఖ్యమంత్రి హెూదాలో కేసిఆర్ వరంగల్ కు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదు వరంగల్ నగరాన్ని వాషింగ్టన్ చేస్తామంటూ కేసిఆర్ ఇచ్చిన హామీ ఏమయిది? నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది. డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు పగుళ్ళు ఏర్పడి అసాంఘిక శక్తులకు అడ్డాగా మారుతున్నాయి.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అసమర్థత వల్లే ఈ రోజు హన్మకొండ నగరం మునిగింది. నాళాలు, చెరువులు, ఎఫ్‌టిఎల్ భూకబ్జాలకు గురవుతుంటే భూకబ్జాదరులపై మీరు చర్యలు ఎందుకు తీసుకోలేదంటనే ఇందులో మీకు వాటా ఉందని అర్థమవుతుంది. వరంగల్ నగర కార్పొరేషన్ ప్రజలకు ఇచ్చిన హామీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎక్కడికి పోయింది, ప్రతి ఏటా వరంగల్ నగర ప్రజలకు 300 కోట్లు బడ్జెట్ ఇస్తానన్న సీఎం కేసీఆర్ హామీ ఎక్కడ ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.డివిజన్ అద్యక్షుడు బాబా భాయి, ఎర్ర కావ్య మహేందర్, ఏఐసిసి అధికార ప్రతినిధి డాలీ శర్మ, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఏఐసిసి ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీమున్నిస బేగం, సిపిఐ నాయకులు కర్రె బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన ధర్మసాగర్ మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి



**ధర్మసాగర్, నవంబర్ 20, మనం న్యూస్ :** ధర్మసాగర్ మండల కేంద్రనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మాచర్ల రవీందర్ రావు, రావుల అజిత్ రెడ్డి, కొంతం రాములు తోపాటు వైఎస్సార్ టిపి నుండి టేకుమట్ల విష్ణురావు, అనీల్ రెడ్డి నాయకత్వంలో 40 మంది నాయకులు సోమవారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి సింగపురం ఇందిర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావుల వెంకటరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరా ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గృహకల్ప పేరు ఆనాడే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు కాబట్టి బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇందిర చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



**ఆత్మకూరు, నవంబర్ 20, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజెపీ పార్టీలకు రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అదరసాని రంజిత్, పోలెంక హేమంత్, ఆదరసాని మోహన్ రావు, అల్లం గోపి, అల్లం నవీన్, నకినపెల్లి ప్రశాంత్, శ్రీకాంత్, బోళ్ళ రాజేష్, కోరే భరత్, కొక్కరకొండ అఖిల్, కుక్కముడి ఉమేష్, శాంసన్, బీరతి మహేష్, మోరే సుశాంత్, రజినీకాంత్, మామిడాల రాజు, బోళ్ళ రాకేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**చెన్నారావుపేట, నవంబర్ 20, మనం న్యూస్ :** చెన్నారావుపేట పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలం లోని మగ్ధుంపురం గ్రామ శివారులో చెన్నారావుపేట-నర్సంపేట ప్రధాన రహదారిపై ఎస్సై తోట మహేందర్ వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్లు, వాహన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ వాహన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. లేకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సాధనే నా ధ్యేయం

**- కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు - బీజేపీ వస్తె మోటర్లకు మీటర్లు**

**- 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా ?**

**- అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడుతున్న బీజేపీ కాంగ్రెస్ పార్టీలు కావాలా ?**



**హసన్‌పర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్‌పర్తి మండలం సీత నాగారం, నాగారం, సుదనపల్లి, పెంబర్తి, గంటురుపల్లి,సీతం పేట, అనంత సాగర్, జయగిరి, మడిపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ కి స్థానిక నాయకులు కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అరూరి రమేష్ మాట్లాడుతూ రైతులకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా ? లేక 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుదామో రైతులు ఆలోచించాలని కోరారు. వారెంటు లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి అనేక రకాల సంక్షేమ పథకాలను వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అందించినట్లు వివరించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, కేసీఆర్ బీమా, 400 కే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధును అర్హులైన వారికి దశల వారీగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 30 న జరిగే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు కో ఆర్డినేటర్ లలితా యాదవ్, ఎంపిపి సునీత - రాజు, జెడ్పీటీసీ సునీత - ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్, పాక్స్ చైర్మన్ రమేష్, వైస్ ఎంపిపి రత్నాకర్ రెడ్డి, రైతు బందు మండల కో ఆర్డినేటర్ విజయ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి

**-బీసీ కుల సంఘాల నాయకులు**



**మల్హర్, నవంబర్ 20, మనం న్యూస్ :** మల్హార్ మండలంలోని మల్లారం గ్రామంలో బీసీ వాడలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బీసీ ముద్దుబిడ్డ పుట్ట మధుకర్ గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటారని వారికి సహాయ సహకారాలు అందిస్తారని విజయగిరి సమ్మయ్య అన్నారు ప్రజల మధ్యలే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కష్టాల్లో భాగమై అన్ని వర్గాలకు అండగా ఉంటున్న పుట్ట మధు అన్నకి ఓటు మనదే సీటు మనదే రాజ్యాధికారం మనదే మంథని నియోజకవర్గంలో ఇప్పటివరకు 60 సంవత్సరాలు అగ్రకులస్తులు పరిపాలించారు ఒక్కసారే మన బీసీ బిడ్డ గెలిచారు ఇప్పటికైనా ప్రజలారా ఆలోచించండి అన్న ప్రజల మధ్యలో ఉండే పుట్ట మధుకర్ గారిని ఓటేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలర నీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం సీనియర్ నాయకులు అనుపెద్ది రాంబాబు. కేశవ్. రవి. రాజు. సురేష్. సాగర్. సదానందం. లక్ష్మయ్య రాజయ్య రమేష్ ఐలయ్య శ్రీనాథ్ రమణయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ ఎన్నికల ప్రచారం



**హసన్‌పర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతానగరం, నాగారం ,సూదన్ పల్లి, పెంబర్తి, గుంటూరు పల్లి, సీతంపేట ,అనంతసాగర్, జయగిరి ,మడిపల్లి ,గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాలలో మహిళలు కోలాటాలు డప్పు చప్పులతో బోనాలు, బతుకమ్మలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సాధనైనా ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు వ్యవసాయదారులకు వస్తుందని, బిజెపి వస్తే మోటార్లకు మీటర్లు పెడతారని తెలిపారు. 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ కావాలా, మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా, మీటర్లకు మోటార్లు పెట్టే బిజెపి కావాలా ప్రజలు నిర్ణయించుకోవాలని తెలిపారు. 24 గంటల కరెంటు ఇస్తున్న సీఎం కేసీఆర్ కు వ్యవసాయదారులందరూ మద్దతు తెలపాలని కోరారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. ఎన్నికల తర్వాత తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ,గ్యాస్ బండకు 400 రూపాయలు గృహలక్ష్మి ,బీసీ బందు, దళిత బందు వంటి పథకాలను అర్హులైన వారికి గసలవారీగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ ప్రజలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సర్పంచ్ ఐలయ్య నాగారం సర్పంచ్ అరుణ్,ఎంపీటీసీ సూదన్పల్లి పెసరు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పెంబర్తి ఎంపిటిసి ఉపసర్పంచ్ మాజీ సర్పంచ్ సారయ్య, గ0టూరు పల్లి సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు సీతంపేట సర్పంచ్ జనగాం శరత్ కుమార్, ఎంపిటిసి బండారి రజిత చేరాల్, గ్రామ శాఖ అధ్యక్షులు భాష బోయిన సమ్మయ్య, అనంతసాగర్ సర్పంచ్ బండ జీవన్ రెడ్డి సర్పంచ్ మడిపల్లి రైతుబంధు మండల కోఆర్డినేటర్అంచురి విజయకుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బాల్నె



**చెన్నారావుపేట, నవంబర్ 20, మనం న్యూస్ :** మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, ఎల్లాయ గూడెం గ్రామ క్లస్టర్ ఇంచార్జి బాల్నె వెంకన్న సోమవారం పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన పుటికల కృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం బిఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట చెన్నారావుపేట సర్పంచ్ కుండె మల్లయ్య, బోడ బద్దునాయక్, ఎల్లయ్య గూడెం గ్రామ సర్పంచ్ మంద జయ జనార్ధన్, గ్రామ ఉపసర్పంచ్ కందికొండ విజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎదురబోయిన సాంబయ్య, మంచోజు మనోజ్ కుమార్, కందకట్ల రాజారాం, ఎదురబోయిన స్వామి, మంద రవికుమార్, కాగితోజు బ్రహ్మాచారి, మంద సంతోష్ పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుంది -డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ, నవంబర్ 20, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా (నవంబర్ 20): వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున, పరకాలలో ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి తరుపున పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రచారం అనంతరం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పేదలను సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. కెసిఆర్ నిలువునా ముక్యంగా దళితులను మోసం చేసాడు. దళిత ముఖ్యమంత్రి మూడు ఎకరాల భూమి దళిత బంధు ఎస్సి కార్పొరేషన్ నిధులు సబ్ ప్లాన్ డబ్బులు మల్లించటం, అదేవిధంగా ఎస్టీ బీసీ మైనారిటీ లను అన్ని విధాలుగా మోసం చేసారు తెలంగాణ వల్ల కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందాన్నారు. 119 నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉషా దయాకర్ రావు



**దేవరుప్పుల, నవంబర్ 20, మనం న్యూస్ :** జనగామ జిల్లా: దేవరుప్పుల మండలం దర్మాపురం, లక్ష్మణ్ తండాలో అనారోగ్యంతో మరణించిన చిలువేరు శ్రవణ్ కుమార్, జాటోత్ సూర్య ల కుటుంబాలను రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు సోమవారం పరామర్శించారు.

## రైతులను రాజును చేయడమే బిజెపి లక్ష్యం - కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, నవంబర్ 20, మనం న్యూస్ :** ఎన్నకలలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ పార్వతగిరి మండల గుగులోత్ తండా,తూర్పు తండా,బట్టు తండాలలో ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరినీ కలుస్తూ,చెలకలో రైతులను కలుస్తూ రైతులను ఈ ప్రభుత్వం ఎలా మోసం చేస్తుందో,కేంద్రప్రభుత్వ ఫసల్ భీమా యోజన కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా మోసం చేస్తున్న విధానాన్ని వివరిస్తూ, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే చిన్న సన్న కారు రైతులకు ఎరువులు,విత్తనాల కొనుగోలు కోసం 2500 రూపాయలు, తెలంగాణలో పండించిన వరి ధాన్యం క్వింటాకు 3100 రూపాయల కనీస మద్దతు ధర ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రతి సంవత్సరం ఉచితంగా హెల్త్ చెకప్ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి,బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ . ఈ ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి ఇంచర్జ్, రాష్ట్ర కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మొర్చ అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, మండల అధ్యక్షులు శ్రీనివాస్, బత్తిని దేవేందర్, రవి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- పార్టీ శ్రేణులో పెరిగిన జోష్ పలు పార్టీల నుండి బిఅర్ఎస్ లో చేరికలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్
- బీజేపీ నిరంకుశ పాలనకు చేరికలే నిదర్శనమని - కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ



**వర్ధన్నపేట, నవంబర్ 20, మనం న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీల నుండి పలువురు రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామం, హసన్ పర్తి మండలం నాగారం గ్రామం నుండి మరియు మల్లా రెడ్డిపల్లి గ్రామం నుండి పలువురు బిఅర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీకి , కాంగ్రెస్ కి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరాలని ఉత్సాహంతో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బలమైన శక్తి అన్నారు. పార్టీ కన్నా ప్రాంత అభివృద్ధి ముఖ్యమని వివిధ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి వచ్చిన నాయకులు తెలిపారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టంలోని ఒక్క హామీని అమలు చేయలేదని, దేవుని భజనలు చేస్తున్నారు కానీ, నిధులు ఇవ్వడం లేదని నిరాశ చెంది, నాపై ఉన్న నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబంలోని ప్రతి కార్యకర్తను సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కంటికి రెప్పలా కాపాడుకుంటామని,బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపల్లి గ్రామం నుండి అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నుండి బిసుపాక అశోక్,జన్ను రమేశ్, హరీష్, రాజు, నగేష్,రాజు, అలెక్స్,విక్రమ్, తిరుమలేశ్,రాజశేఖర్,సుమన్,దేవేందర్ వీరితో పాటు పలువురు.నాగారం గ్రామం నుండి ప్రణయ్,శ్రావణ్,నితిన్, బన్నీ, సిద్దు,మణికంఠ, పండు, పవన్, శంకర్,రాకేష్,అరవింద్,రాకేష్ వీరితో పాటు పలువురు మల్లారెడ్డి పల్లి గ్రామం నుండి బోల్ల మహేష్, బొల్ల నవీన్, హరీష్,రాజ్ కుమార్, రత్నాకర్,ప్రశాంత్, రాజు,అరవింద్,ప్రవీణ్,రాకేష్, దీలిప్, రాంబాబు, నిథిన్,రమేష్, అభిలాష్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది... ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారం చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలో మంత్రి ఎర్రబెలిల దయాకర్ రావు, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బంధన్‌పల్లి, కొత్తూరు, పెరికేడ్, కొండాపురం, ఊకల్, గట్టికల్, జగన్నాధపల్లి, సన్నూర్, వెంకటేశ్వరపల్లి, శివరామాపురం, మైలారంలి గ్రామలలో ప్రచారం కొనసాగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇంటి ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపియాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు బతుకమ్మ, బోనాలు, కోలాటాలు, డప్పు చప్పులతో స్వాగతం పలికారు.



# త్వరలోనే ఆరూరిని కటకటాల్లోకి పంపిస్తా





**-కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ నాగరాజు**

**-ఆరూరి రమేష్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు**

**పర్వతగిరి, నవంబర్ 20, మనం న్యూస్ :** ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆరూరి రమేష్ చేసినటువంటి అవినీతి చిట్టా తన దగ్గర సాక్షాదారాలతో సహా ఉందని, ఈడీకి సమర్పించి త్వరలోనే ఆరూరిని కటకటాల్లోకి పంపిస్తానంటూ వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు పర్వతగిరి మండలం లోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం రోడ్డు షో లో పాల్గొని మాట్లాడారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకి వివరించి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాల్లోని యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అభ్యర్థికి స్వాగతం పలికారు.

**నాపై దుష్ప్రచారం చేస్తున్నారు**

**– కేఆర్ నాగరాజు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి.**

ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు దూకుడును భరించ లేక టిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజులగా అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్న సందర్భాన్ని ఆసరాగా చేసుకొని అమ్ముడుపోయాడని, కాంగ్రెస్ వాళ్ళ పని అయిపోయిందని అభియోగాలు మోపుతున్నారంటూ ఆవేశం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో ప్రజా ఆగ్రహానికి గురవుతూ.. అసహనంతో కాంగ్రెస్ అభ్యర్థిపై అవాకులు, చివాకులు వెళుతున్నారని మీడియా ముఖంగా తెలియజేశారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఒక పెద్ద కొడుకుగా అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఇచ్చిన తల్లి

# రుణం తీర్చడానికి యశస్విని రెడ్డిని గెలిపించాలి



**పాలకుర్తి/దేవరుప్పుల, నవంబర్ 20, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం దేవరుప్పుల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తిగౌడ్ అధ్వర్యంలో సోమవారం 'గడప గడపకు కాంగ్రెస్' పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి యశస్విని రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించమని .ప్రచారంలో భాగంగానే లాండ్రీ షాపుకు వెళ్లి బట్టలను ఇస్త్రీ చేసి ఓటు అడుగుతున్న పెద్ది కృష్ణ మూర్తి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మనకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాటిస్తే ఖచ్చితంగా అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తేనే మన పిల్లలకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఇంటింటికీ తిరిగి ప్రజలకు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**హసన్‌పర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు కోరెడ్డి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో బైరాన్ పల్లి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌర్ రాజు రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగారం గ్రామ పద్మశాలి నాయకులు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దయాకర్ రావు గెలుపుకు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న యువకులు



**పాలకుర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని 52వ బూత్ లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ప్రచారం జోరుగా నిర్వహిస్తున్న 52వ బూత్ కన్వీనర్ వీరమనేని హనుమంతరావు, తో యువకులు. సోమవారం మండల కేంద్రంలో యువకులు భారీ ఎత్తున తరలివచ్చి ప్రచారం నిర్వహిస్తు ఎర్రబెల్లి దయన్న చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలకు వివరిస్తూ కార్ గుర్తుకు ఓటు వేసి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని యువకులు ప్రజలు కోరారు. ఈ ప్రచారంలో యువజన నాయకులు గజ్జి సంతోష్ కుమార్, ముద్దరబోయిన సంతోష్ కుమార్, జీడి హరీష్, సలేంద్ర రామన్న, జీడి శివ సుమంత్, విప్లవ రెడ్డి, జంపాలకృష్ణ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోజు రోజుకూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రజల మద్దతు పెరుగుతోంది



**పాలకుర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** రోజు రోజుకూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రజల మద్దతు పెరుగుతున్నది. మండలం లోని బొమ్మెర గ్రామపంచాయతీ పెద్ద తండా కు చెందిన మహిళలు సోమవారం దయాకర్ రావును కలిసి వచ్చే ఎన్నికల్లో దయాకర్ రావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మద్దతు తెలిపారు. ఈ సంధ్బంగా దయాకర్ రావు మాట్లాడుతూ ప్రజలు తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని చెప్పారు. నేను మీ కుటుంబ సభ్యుడిని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వాడినని మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని చెప్పారు. మీ అమూల్యమైన ఓటు వేసి ఈ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా గడప గడపకు బీఎస్పీ ప్రచారం

**-మంథని నియోజకవర్గంలో నీలి జెండా ఎగురవేద్దాం**

**-బొడ్డు రాజబాబు**

**కాటారం, నవంబర్ 20, మనం న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాటారం మండలంలోని ధర్మసాగర్, బోడపల్లి,ఆదివారం పేట, పరికిపల్లి గ్రామాలలో సోమవారం గడప గడపకు విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరికి బహుజన సమాజ్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి ఏనుగు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనిబహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం లో బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగురవేయ్యాలని ప్రజలను కోరడమైనది, అదేవిదంగా మహనీయుల ఆశయాలను గురించి,బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ వారు చేస్తున్న కృషిని గురించి,బహుజన సమాజ్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రతి ఒక్క వ్యక్తికి వివరించి చెప్పడం జరిగింది. కాటారం మండల ప్రధాన కార్యదర్శి యం డి మౌలానా, బీఎస్పీ నాయకులు సెక్టర్ అధ్యక్షులు బీరెల్లి మహేష్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్‌లో హెరిటేజ్ సెలబ్రేషన్, ఆర్టిస్టిక్ లెగసీ విజయవంతంగా నిర్వహణ







**హసన్‌పర్తి, నవంబర్ 20, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ "స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ యొక్క మ్యూజిక్, డ్యాన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ (ఎండిఎఫ్) క్లబ్ వారు ఫోర్ట్ వరంగల్‌లో హెరిటేజ్ సెలబ్రేషన్, ఆర్టిస్టిక్ లెగసీని విజయవంతంగా నిర్వహించారు. వరంగల్ లో సాంస్కృతిక, నేచరల్, మిశ్రమ రకాల వారసత్వం అందుబాటులో ఉందని, దానిని కాపాడుకోవడానికి కిట్స్ విద్యార్థి కళాకారులు లైవ్ స్కెచింగ్ ద్వారా చారిత్రక ప్రదేశానికి జీవం పోశారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్‌ఎసి-సాక్), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ ( కిట్స్ వరంగల్) స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ మ్యూజిక్, డ్యాన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ (ఎండిఎఫ్) క్లబ్ ఆధ్వర్యంలో చారిత్రక వరంగల్ కోటలో హెరిటేజ్ సెలబ్రేషన్ ఆర్టిస్టిక్ లెగసీ అనే ఈవెంట్‌ను నిర్వహించినది అని ప్రిన్సిపల్ ప్రొ కె అశోక్ రెడ్డి తెలిపారు. నవంబర్ 19 నుండి ప్రపంచ హెరిటేజ్ వారోత్సవాల సందర్భంగా భవిష్యత్ తరాలకు అందించడం కోసం ఇది నిర్వహించబడింది అని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థి కళాకారులు లైవ్ స్కెచింగ్ ద్వారా చారిత్రక ప్రదేశానికి జీవం పోశారని, దానిలోని క్లిష్టమైన వివరాలను, గొప్ప సాంస్కృతిక ప్రాముఖ్యతను చిత్రీకరించారని తెలిపారు. యుఎస్‌కె (అర్బన్ స్కెచర్స్) వరంగల్ తో కలిసి కిట్స్ డబ్ల్యు విద్యార్థులు వరంగల్ కోట వారసత్వంతో లోతైన సంబంధాన్ని పెంపొందిస్తూ, సృజనాత్మక ప్రక్రియలో నిమగ్నమైనారు. ఈ కార్యక్రమం మన ప్రపంచ సాంస్కృతిక సంపదను సంరక్షించడం, ప్రశంసించడం యొక్క ప్రాముఖ్యతకు ఒక శక్తివంతమైన నివాళిగా పనిచేసింది. విద్యార్థులు మల్టీ డిసిప్లినరీ ఇంజనీరింగ్ డొమైన్‌లలో కొత్త సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవాలి, ఈ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, ఇది వారి సమస్య పరిష్కార సామర్థ్యాలను, నాయకత్వ నైపుణ్యాలను, విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడానికి దారితీస్తుంది అని సగర్వంగా తెలిపారు.ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కిట్స్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎండిఎఫ్ క్లబ్ విద్యార్థి ఆర్టిస్టిక్ లెగసీ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ అఫైర్స్, ప్రొఫెసర్ వి శంకర్, అసోసియేట్ డీన్ విద్యార్థి వ్యవహారాలు, ఎం నరసింహారావు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి ప్రభాకరా చారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, వివిధ విభాగాల డీన్ లు, ఫ్యాకల్టీ ఇంచార్జిలు క్లబ్ విద్యార్థి ప్రతినిధులు యు శ్రీమయి, వి తనుశ్రీ, కె త్రిష, ఆవెయిద్ మజ్ హర్, జే మౌర్య, టివిఆర్ఎస్ తేజ, విద్యార్థి లీడ్స్, హెచ్ శ్రీగౌరీ జాహ్నవి, స్నిగ్ధ, దీపక్ శోధన్, సిహెచ్. అక్షిత, శృతి కార్తీక, శ్రావ్యశ్రీ, శ్రీహర్షిత, అధ్యాపకులు, సిబ్బంది కిట్స్ డబ్ల్యు నుండి 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కాజిపేట 62వ డివిజన్‌లో నాయిని సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

### -కాజిపేట 61 వ డివిజన్ వెంకటాద్రినగర్ ప్రచారంలో నాయిని



**కాజీపేట, నవంబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజక వర్గం కజిపేట 62 వ డివిజన్ ఎస్‌సి కాలనికి చెందినా కుమ్మరి రవికుమార్ అధ్వర్యంలో దాదాపు 100 మంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటి స్కీమ్లకు ఆకర్షితులై ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. కుమ్మరి స్వామి, కుమ్మరి నాగరాజు, మంద కుమారస్వామి, తిప్పరపు సురేందర్, మంద హరీష్, కుమ్మరి జేజరావు, కుమ్మరి రాజు, కుమ్మరి రాంచందర్, కుమ్మరి సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజిపేట 61 వ డివిజన్ వెంకటాద్రి నగర్ లో డివిజన్ అద్యక్షుడు గజపాక రమేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా డివిజన్ లో ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పాలనతో విసుగుపోయామని, ఈసారి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, యువజన కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ టి సాగరిక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల రత్నాకర్ రెడ్డి, మహమ్మద్ రఫీ, మహమ్మద్ గౌసే, షేక్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ లో ఇంటింటి ప్రచారం



**భీమదేవరపల్లి, నవంబర్ 20, మనం న్యూస్ :** మండలం లోని ముల్కనూర్ లో ఇంటింటి ప్రచారం లో భాగంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాల గూర్చి, గెలిచిన తర్వాత ఇచ్చేటువంటి మేనిఫెస్టో గురించి ప్రజలకు కరపత్రాల రూపంలో అందించి మూడోసారి సతీష్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మాడుగుల కొమురయ్య ని పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈనెల 30 న జరిగే ఎలక్షన్ లో భీఆర్ఎస్ పార్టీని అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ తఖీల్ పాషా రాపల్లి రాజు ఎల్తూరి ప్రేమ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ ను పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది



**చెన్నారావుపేట, నవంబర్ 20, మండల న్యూస్ :** గుండె సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్, చెన్నారావుపేట మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు చింతకాయల నరేందర్ ముదిరాజ్ ను నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యం మెరుగు పడేవరకు విశ్రాంతి తీసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని తాను అండగా ఉంటానని బాధితుడికి ధైర్యం చెప్పారు. ఈ పరామర్షలో ఎమ్మెల్యే అభ్యర్థి వెంట సర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, నాయకులు కందకట్ల సాంబయ్య, వరంగంటి సంతోష్, హంస మహేందర్, ఐల్ రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి రూ.1 లక్ష 116 విరాళాన్ని అందజేసిన ఎర్రబెల్లి బ్రదర్స్



**మొగుళ్లపల్లి, నవంబర్ 20, మనం న్యూస్ :** ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు ఆరాధ్య దైవమైనటువంటి పెద్దమ్మ తల్లి గుడిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించుకుంటున్నారు. కాగా మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి జనార్ధన్ రావు సంవత్సరం కిందట మరణించారు. ఆయన స్మారకార్థం ఆయన సోదరులైనటువంటి ఎర్రబెల్లి బ్రదర్స్..తెలంగాణ ఉద్యమ నేత ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, అంజన సిమెంట్ ఐరన్ హార్డ్వేర్ ఎలక్ట్రిషన్ షాప్ యజమాని ఎర్రబెల్లి కోటేశ్వర్ రావులు సోమవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవనంలో ముదిరాజ్ కుల పెద్దలకు కలిసి 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని గుడి నిర్మాణానికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి బ్రదర్స్ మాట్లాడుతూ..పెద్దమ్మ తల్లి కృపాకటాక్షాలు, అమ్మవారి ఆశీస్సులు దీవెనలు ప్రజలకు నిండుగా ఉండాలని, అమ్మవారి దీవెనలతో మండలంలోని ప్రజలంతా సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో కలకాలం వర్ధిల్లాలని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని అందజేసి గుడి నిర్మాణానికి తన వంతు సహకారం అందించిన ఎర్రబెల్లి బ్రదర్స్ కు ముదిరాజ్ కుల సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.



ఝాన్సీ యశస్విని రెడ్డి గారి గెలుపు కోసం విస్తృత ప్రచారం

## మండలంలో బిజెపికి భారీ షాక్

**-బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర**



**మొగుళ్ళపల్లి, నవంబర్ 20, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మంద రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మంద మాధవరెడ్డి బిజెపిని వీడి స్థానిక జడ్పీటిసి జోరుక సదయ్య ఆధ్వర్యంలో భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే గండ్ర వారిని సాధారంగా ఆహ్వానించి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్, ఉప సర్పంచ్ మంద సంజీవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉడుత కొమురయ్య, మంద నరోత్తం రెడ్డి, దొంగల రమేష్, వేషాల రాజు, శీలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం బహిరంగ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



**రఘునాథపల్లి, నవంబర్ 20, మనం న్యూస్ :** స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజ ఆశీర్వద సభకు మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్బంగా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు మాట్లాడుతూ... స్టేషన్గన్పూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బొల్లం అజయ్ మణికంఠ, సర్పంచ్ పోగల శివకుమార్, మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, జిల్లా నాయకులు వై కుమార్ గౌడ్,ఎండి భాష్ మియా, బిర్రు మధు, గూడ కిరణ్, మల్కాపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో గడప గడపకు సంక్షేమం



**పర్వతగిరి, నవంబర్ 20, మనం న్యూస్ :** బీఆర్ఎస్ పాలన గడప గడపకు సంక్షేమం అందిందని, కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని పర్వతగిరి మాజీ జెడ్పీటిసీ మేడిశెట్టి రాములు కోరారు. మండల కేంద్రంలో సోమవారం గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరూరి రమేష్ ను గెలిపించుకోవడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**-భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట అభ్యర్థి కొండేటి శ్రీధర్**



**పర్వతగిరి, నవంబర్ 20, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని వర్ధన్నపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు,భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు.మండలంలోని పలు గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన మహిళలు, ప్రజలు డప్పుల మోతలతో ఘన స్వాగతం పలికారు.బీఆర్ఏస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల పర్యటన లో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గ్రామస్థుల నుండి అడుగడుగునా నిరసన సెగలు తగిలిన సందర్భాన్ని ఆయన గుర్తుచేశారు.ప్రజలకు మేలుచేసే ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీని చూసి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న నిదులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని దానిలో భాగంగానే గ్రామాల్లో సిసి రోడ్లు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు, యువతకు, సన్న చిన్న కారు రైతులకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్లనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గాన్ని శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు అన్ని రంగాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశా. మరోసారి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే గతంలో కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా'అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**వరంగల్, నవంబర్ 20, మనం ప్రతినిధి :** అసెంబ్లీకి ఎన్నికల నిర్వహణలో భాగంగా నియోజక వర్గ ఆర్వో కె కృష్ణ వేణి అధ్వర్యంలో పోలింగ్ పిఓ లు, ఏపిఓ లకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ ఫెసిలిటేటర్ సెంటర్ ను బిట్స్ కాలేజీ లో ఏర్పాటు చేసిన సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సందర్శించి, పోలింగ్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులు కీలకమని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు అధికారులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. సోమవారం రోజున ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ లో 342 కి గాను 336 మంది హాజరు అయ్యారని నియోజక ఆర్వో కృష్ణవేణి అన్నారు. ఈ శిక్షణలో పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు, ఇవిఎం లపై అవగాహన కల్పించడం జరిగిందని వారు అన్నారు. ఈ శిక్షణ అనంతరం పిఓ లకు ఏపిఓ లకు పరీక్షలు నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయడం జరిగిందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం నేడు కూడా కొనసాగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్వో విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బమ్మెరలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



**పాలకుర్తి, నవంబరు 20, మనం న్యూస్ :** మండలంలోని బొమ్మెర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం సోమవారం ప్రచారం ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి భారీ మెజార్టీ కోసం కృషి చేసి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని సురేష్, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీసెల్, ఎస్టీసెల్, బీసీసెల్, బ్యాంక్ సొసైటీ, స్కూల్ సొసైటీ, గ్రామ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సుగురు అనిల్, కార్యకర్తలు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**శ్రీనగర్ కాలనీ, మనం న్యూస్ : ప్రచారం అనంతరం సమావేశంలో పాల్గొన్న మల్లు రవి, మరికంటి భవని రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు**

# స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం






**-కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగ రాజన్ మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం**

**-పోస్టల్ బ్యాలెట్ ఫెలిటిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, సాధారణ పరిశీలకులు**

**వరంగల్, నవంబర్ 20, మనం ప్రతినిధి :** పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్ షణ్ముగ రాజన్ తెలిపారు. సోమవారం ఎల్‌బి కళాశాల అవరణలో గల జయాప సేనాని ఆడిటోరియంలో మైక్రో అబ్జర్వర్ల కు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షణ్ముగ రాజన్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ప్రావీణ్య, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, జరగబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను అంకితభావంతో నిర్వహిస్తునే పోలింగ్ బృందం తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీం కు తగు సూచనలు చేయవచ్చునని తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసాననే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని, మైక్రో ఆబ్జర్వర్ లు నిర్దేశించిన 18 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, అట్టి అంశాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిల్లా ఎన్నికల అధికారిణి పి ప్రావీణ్య మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ లకు పిపిటి పట్ల కనీస అవగాహన ఉండాలని, పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన ఫారం-12 ను పూరించి నిర్దిష్ట గడువు లోగా అందజేయడం తో పాటు గుర్తింపు కార్డ్ ప్రతిని జత చేసి అందజేయాలని, ఎన్నికల విధులతో పాటు కౌంటింగ్ సందర్భం లో కుడా మైక్రో అబ్జర్వర్ ల సేవలను వినియోగించుకుంటామని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులు మైక్రో ఆబ్జార్వర్ లకు వారు నిర్వర్తించు విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎల్‌బి కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిటిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్, జనరల్ అబ్జర్వర్ సందర్శించి కొనసాగుతున్న తీరును ఆర్‌ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, జిల్లా నోడల్ అధికారులు రామి రెడ్డి, బాలకృష్ణ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేసిన నన్ను ఆశీర్వదించండి

## -ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్



**వరంగల్, నవంబర్ 20, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ 41వ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలు బోనాలు బతుకమ్మలతో ఎమ్మెల్యే నరేందర్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమిం మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలంతా నా ఇంటి సభ్యులుగా భావించి వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నాను. మునుపెన్నడు లేని విధంగా ఈ నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశాను ఆ అభివృద్ధి మీ కళ్ళ ముందు కనబడుతుంది. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను నాన్ లోకల్ నేను పక్క లోకల్ అండర్ బ్రిడ్జి దగ్గరే ఉంటా నా శాయశక్తులా కృషి చేసి కేసీఆర్ ఆశీర్వాదంతో కలెక్టరేట్, మార్కెట్, బస్ స్టేషన్, రింగ్ రోడ్ తీసుకొచ్చాను, ప్రతి వాడలో రోడ్లు పూర్తి చేశాను. అభివృద్ధి చేసిన నన్ను ఆశీర్వదించండి అండగా ఉంటా, కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం వరంగల్ తూర్పు నియోజకవర్గం నేను గెలవడం ఖాయం తేలాల్సింది మెజారిటీయే. కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్ తోపాటు డివిజన్ అధ్యక్షుడు ఈదుల రమేష్,ఆఫ్మా, లింగమూర్తి, కలకోట రమేష్, భిక్షపతి, సురేందర్, సత్యనారాయణ, సాంబయ్య, డాక్టట్ యాదగిరి, కుమార్, తిలక్, రాజు, శ్రీపాల్, నర్సింగం, మోహన్, జగన్నాథం, వహిద్, ష్రఫ్, సుందర్, ప్రమోద్, సతీష్, భాస్కర్, పద్మ, అఫ్రిన్ సుల్తాన్, రాధిక, ఉమ, స్రవంతి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు, ప్రముఖులు హాజరయ్యారు



# యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్

**-వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**-ఏవివి కళాశాల వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఆర్ఓ**

**-కొనసాగుతున్న ఓటరు చైతన్య కార్యక్రమాలు**




**వరంగల్, నవంబర్ 20, మనం ప్రతినిధి :** యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్ ( సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా వరంగల్ (తూర్పు)106- నియోజకవర్గ పరిధిలో సోమవారం ఏవివి కళాశాల వద్ద నుండి ఎంజీఎం చౌరస్తా వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీ ని ఆర్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధి లో కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, మెప్మా నుండి ఆర్‌పి లు, సిఓ లు, ఏవివి కళాశాల ఎన్‌సిసి కి చెందిన విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కోరుతూ అవగాహన కల్గించడం జరిగిందని, ముఖ్యంగా 18 -19 సం.లోపు యువ ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30 న జరిగే ఓటింగ్ లో యువత పెద్దయెత్తున పాల్గొనాలని, వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి లో దాదాపు 150 స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, పూర్తి స్థాయిలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని, ప్రజలు డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆర్ఓ ఓటర్లను కోరారు. ర్యాలీ అనంతరం ఎంజీఎం చౌరస్తా వద్ద పాల్గొన్న సిబ్బంది చే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్య లక్ష్మి, ఇండస్ట్రీస్ జీఎం నర్సింహమూర్తి, డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, నియోజకవర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్, సిడిపిఓ విశ్వజ, టిఎంసి రమేష్, సిఓ లు అలీ, రాజ్ కుమార్, రజిత, రమ ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.